క్లుప్తంగా

ఉపమాకలో అన్నదానం పునఃప్రారంభం



ఉపమాకలో అన్నదానం ప్రారంభించిన దృశ్యం

నక్కపల్లి : ప్రాచీన పుణ్యక్షేత్రం ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం పునఃప్రారంభమైంది. భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని శనివారం నుంచి తిరిగి ప్రారంభించినట్టు ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు తెలిపారు. శనివారం సుమారు 300 మందికి అన్నదానం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా, వస్తు రూపేణా సహకారం అందించవచ్చన్నారు.

నాణ్యమైన పశుదాణాతో అధిక పాల దిగుబడి



రైతులకు దాణా అందజేస్తున్న ఒంపోలు సచివాలయ కన్వీనర్ సూర్యనారాయణ

మునగపాక : పశుదాణా విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకుంటే మంచి పాల దిగుబడులు సాధించవచ్చని ఒంపోలు సచివాలయ కన్వీనర్ నరాలశెట్టి సూర్యనారాయణ అన్నారు. ఒంపోలులో శనివారం పాడిరైతులకు ప్రభుత్వం సరఫరా చేసే పీఎంఆర్ దాణాను రాయితీపై అందజేశారు. ఈ దాణా వినియోగించడం ద్వారా మెరుగైన పాల దిగుబడులు పొందవచ్చన్నారు. పశువైద్యాధికారి జ్యోత్స్న, రైతులు పాల్గొన్నారు.

గిరిజనులకు సంఘీభావం

కోటవురట్ల : గిరిజనుల రిలే నిరాహార దీక్షకు జిల్లా విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సంఘీభావం తెలిపారు. ఎం.అప్పలరాజు, రేబాక మధుబాబు శనివారం దీక్షా శిబిరాన్ని సందర్శించారు. గిరిజనుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. రోడ్డు సదుపాయం లేక ఇటీవల ఓ గర్భిణీ మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ విషయాలన్నిటినీ జిల్లా కలెక్టర్‌కు వివరించి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు చలపతి, యాదగిరిదాసు పాల్గొన్నారు.

తోటాడ రోడ్డు విస్తరణపై మంత్రికి వినతి

మునగపాక : తోటాడ రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు శనివారం వినతి అందజేశారు. అనకాపల్లి జాతీయ రహదారి నుంచి తోటాడ వరకు ఉన్న రహదారి విస్తరణ లేకపోవడంతో రాకపోకలు సాగించేవారు అవస్థలు పడుతున్నారని సిరసపల్లి ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు, మూలపేట సర్పంచ్ భీశెట్టి గంగప్పలనాయుడులు మంత్రి అమర్‌నాథ్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రేటర్ విశాఖ పరిధిలోకి వచ్చే ఈ రహదారి విస్తరణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



కొరుప్రోలు సర్పంచ్ చిన్నారావుకు పూలమొక్క అందజేస్తున్న మంత్రి అమర్‌నాథ్

మునగపాక : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పిలుపునిచ్చారు. అచ్యుతాపురం మండలం కొరుప్రోలు సర్పంచ్ చిన్నారావు పుట్టినరోజు సందర్భంగా మునగపాకలోని బొడ్డేడ క్యాంప్ కార్యాలయంలో మంత్రి అమర్‌నాథ్ ఆయనకు మొక్క బహూకరించారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ పుట్టిన రోజున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలన్నారు. మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. యువతరం సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. వైఎస్సార్‌ సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, పార్టీ నేతలు ద్వారపురెడ్డి బాబ్జీ, నాగేశ్వరరావు, పెంటకోట అప్పలనాయుడు, దొడ్డి సూరప్పారావు, కాండ్రేగుల నూకరాజు, పెదబ్బాయి, లీలా భాస్కరరావు, జగ్గారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

- ప్రతి పేదవాడి మదిలో మహానేత జ్ఞాపకాలు
- ఎమ్మెల్యే గొల్ల బాబూరావు
- వాడవాడలా ఘనంగా వైఎస్సార్ జయంతి



నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మహానేతకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



అన్నసమారాధన ప్రారంభించిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



సత్యవరం గ్రామంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న చిక్కాల రామారావు



సారిపల్లిపాలెంలో పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు



చినబొడ్డేపల్లిలో పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ డీవీఎస్ఎన్ రాజు



కోటవురట్లలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న సీతారామరాజు

నక్కపల్లి : దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి కారణ జన్ముడని, ప్రతి పేదవాడి గుండెల్లో ఇప్పటికీ జీవించి ఉన్నారని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. వైఎస్సార్ 74వ జయంతి వేడుకలు శనివారం నక్కపల్లిలో ఏపీ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులంతా ఘనంగా నివాళులర్పించారు. పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీల కతీతంగా వైఎస్సార్ చేపట్టిన కార్యక్రమాల వల్ల లబ్ధి పొందిన వారంతా ఆయనను తమ గుండెల్లో పెట్టుకుని పూజిస్తున్నారన్నారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ కాసులమ్మ, డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షుడు మణిరాజు, మండల పార్టీ అధ్యక్షుడు పాపారావు, వైస్ ఎంపీపీలు నానాజీ, ఈశ్వరరావు, సర్పంచ్‌లు రత్నకుమారి, వెదుళ్ల రమణ, తళ్ల భార్గవ్, సురేష్ వర్మ, శంకర్రావు, కొండలరావు, ఎంపీటీసీలు తిరుపతిరావు, రమణ, గొర్ల గోవిందు, సత్తిబాబు, కొల్నాటి బుజ్జి, వైఎస్సార్‌సీపీ స్టూడెంట్ విభాగం అధ్యక్షుడు కొప్పిశెట్టి హరిబాబు, పార్టీ సీనియర్ నాయకులు పెంకుల రాజు, వేగేశ్న చంటి, బలరామరాజు, సకిరెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు. ఆస్పత్రిలో రోగులకు పాలు రొట్టెలు పంపిణీ చేశారు. సారిపల్లిపాలెం వద్ద ఆస్పత్రి కమిటీ సభ్యులు శీరం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బాబూరావు పాల్గొన్నారు. కేక్ కట్ చేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు తాతబాబు, గోవిందు, సింహాచలం దేవస్థానం ఆహ్వానితురాలు శేషారత్నం, సర్పంచ్‌లు నాగ అప్పలరాజు, మునలయ్య, వియ్యపుశ్రీను, నర్సింహమూర్తి, రమణ, ఎంపీటీసీలు చంద్రరావు, బచ్చలరాజు, మాజీ ఎంపీపీ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి, రైతు బాంధవుడు

పాయకరావుపేట : మహానేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, పేదల పెన్నిధి, రైతు బాంధవుడు అని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి కార్యక్రమం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బాబూరావు వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాజన్న హయాంలో రైతులకు వ్యవసాయ రుణాల మాఫీ, రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రాయితీ, బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రైతులకు ఎన్నో నీటి పారుదల ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టి రాష్ట్రంలో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించారన్నారు.

కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, జెడ్పీటీసీ సూరిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను, పీఏసీఎస్‌ల చైర్మన్లు రాజేష్ ఖన్నా, కె.సుందరీలత, సర్పంచ్ గారా ఉషశ్రీ ప్రసాద్, ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి తిరుమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రైతుల పాలిట దైవం వైఎస్సార్

మహానేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి రైతుల పాలిట దైవం అని, ఆయన పాలనా కాలంలో రైతులకు బడుగు, బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా శనివారం మండలంలోని పలు గ్రామాల్లో నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్యవరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో చిక్కాల రామారావు చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పాల్తేరు, కుమారపురం, మంగవరం, వెంకటనగరం, శ్రీరాంపురం తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి, కేక్‌లు కట్ చేశారు. సీనియర్ నాయకులు సూర్యచక్రం, పార్టీ జిల్లా కార్యదర్శి దేవవరపు వెంకటేశ్వరరావు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, సర్పంచ్‌లు సరస్వతీ రామారావు, రాము, గెడ్డమూరి నీలవేణి శ్రీనివాసరావు, సోమన్నదొర, కృష్ణ, ఎంపీటీసీలు సతీష్‌రాజు, కొంతం నరేష్, విజయలక్ష్మి రామగోవిందు, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

వైఎస్సార్ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి...

నక్కపల్లి : వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో పాయకరావుపేట నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తెలిపారు. శనివారం సారిపల్లిపాలెంలో పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. తనకు రాజకీయ భిక్ష పెట్టింది మహానేత వైఎస్సార్ అన్నారు. పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్‌గా ఉన్న తాను వైఎస్సార్‌ని స్ఫూర్తిగా తీసుకుని రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తాండవ, వరహానదులపై రూ.13 కోట్లతో మినీ ఆనకట్టల నిర్మాణం, మరో రూ.10 కోట్లతో గ్రామాలకు తారు రోడ్లు, రూ.36 కోట్లతో ఉద్దండపురం వద్ద వాటర్‌గ్రిడ్ మంజూరు, పాయకరావుపేటలో ప్రభుత్వ ఐటీఐ, పీజీ విద్యార్థుల కోసం హాస్టల్ సదుపాయం, పశువుల ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, నియోజకవర్గానికి 35 క్యూసెక్కుల తాండవ జలాలు విడుదల వంటి అభివృద్ధి పనులు జరిగాయన్నారు. దీంతో పేట ప్రజల్లో వైఎస్సార్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ చిక్కాల రామారావు, పార్టీ సీనియర్ నాయకులు శీరం నర్సింహమూర్తి, తాతబాబు, సూరాకాసుల గోవిందు, లొడగల చంద్రరావు సింహాచలం దేవస్థానం ఆహ్వానితురాలు శేషారత్నం, వియ్యపు శ్రీను పాల్గొన్నారు.

ఆత్మీయ బంధువుకు ఘన నివాళి

కోటవురట్ల: ఆత్మీయ బంధువు, రైతు బాంధవుడు డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతిని మండలంలో వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. చినబొడ్డేపల్లిలో మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో మహానేత విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సిద్దాబత్తుల ఉమాదేవి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, సర్పంచ్ పైల శివరామ్, పార్టీ నాయకులు సత్యనారాయణ, రాజగోపాలరాజు, శెట్టి రమణ పాల్గొన్నారు. కోటవురట్లలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి సీతారామరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. సర్పంచులు అనిల్‌కుమార్, కె.శివకుమార్, కో ఆప్షన్ మెంబర్ ఖుదాభాషా, పార్టీ నాయకులు కిల్లాడ శ్రీనివాసరావు, కిషోర్ పాల్గొన్నారు.

పాములవాకలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కిల్లాడ శ్రీనివాసరావు, రామచంద్రపురంలో పార్టీ నాయకులు గెంజి వెంకటరమణ, పులి చంటి, చవ్వాకుల చిన్న, సుంకపూరులో చిటికెల బాపన్నాయుడు, సిహెచ్ పాత్రునాయుడు, కె.వెంకటాపురంలో జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు పైల రమేష్, ఎంపీటీసీ కాళ్ల రత్నం, పైల నాని, గొల్లు చిట్టిబాబు, నీలిగుంటలో సర్పంచ్ వరహాలబాబు ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా నిర్వహించారు.

ఎస్.రాయవరంలో...

ఎస్.రాయవరం : ప్రతి పేదవాడికి మేలు జరగాలని మహానేత వైఎస్సార్ పరితపించేవారని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని ఎస్.రాయవరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పలరాజు, వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు భూపతి అప్పారావు, పొలపర్తి పాపారావు, శానాపతి శ్రీరాములు, మల్లే లోవరాజు, ఎంపీటీసీలు బాలం సూరిబాబు, బైపా శ్రీనివాసరావు ఎస్.రాయవరం కోఆపరేటివ్ సంఘ అధ్యక్షుడు అల్లాడ నాగరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు వెదుళ్ల బంగారి, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, గొంతిన సత్యనారాయణ, పుట్టా సుధాకర్, మధువర్మ పాల్గొన్నారు.



ఎస్.రాయవరంలో..

రాజన్న పాలన సువర్ణ యుగం

- ఎమ్మెల్యే కన్నబాబురాజు



యలమంచిలిలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు



అచ్యుతాపురం మండలం పూడిమడకలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ అభిమానులు



అచ్యుతాపురం జంక్షన్‌లో..



రాంబిల్లిలో ...



ఏటికొప్పకలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు



కట్టుబోలులో నివాళులర్పిస్తున్న శిష్టకరణం నాయకులు



వాడ్రాపల్లిలో బియ్యం పంపిణీ చేస్తున్న సర్పంచ్ నూకరాజు



మునగపాకలో రాజన్నకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, ప్రసాద్ తదితరులు



అచ్యుతాపురం మండలం కొండకర్లలో..

యలమంచిలి : డాక్టర్ వై.ఎస్.రాజశేఖరెడ్డి హయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని యలమంచిలి ఎమ్మెల్యే రమణమూర్తిరాజు (కన్నబాబు)అన్నారు. వైఎస్సార్ 74వ జయంతి వేడుకలు యలమంచిలి మండలంలో అన్ని గ్రామాల్లో వైఎస్సార్ అభిమానులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. యలమంచిలి పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న వైఎస్సార్ కాంస్య విగ్రహానికి డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ ఎంపీపీ బొదెపు గోవింద్, జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరావు,అర్రెపు గుప్తా, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, మున్సిపల్ కౌన్సిలర్లు,సర్పంచ్‌లు పాల్గొన్నారు. ఏటికొప్పాకలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు సేనాపతి రాము ఆధ్వర్యంలో మహానేత విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కరణం రవి, మండల సచివాలయం కన్వీనర్ వీసం వాసు, నానేపల్లి వెంకినాయుడు, రమణబాబు, ప్రతాప్‌రాజు పాల్గొన్నారు.

మునగపాక : మహానేత రాజన్న పాలన సువర్ణయుగంగా సాగిందని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మునగపాక నందీశ్వర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, సుకుమారవర్మ రాజన్నకు ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ మహానేత రాజశేఖరరెడ్డి అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సుకుమారవర్మ, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, సచివాలయాల కన్వీనర్ పొలిమేర గణేష్, సర్పంచ్‌లు దిమ్మల అప్పారావు, భీశెట్టి గంగప్పలనాయుడు, బొడ్డేడ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు రాము, గణేష్, పార్టీ నేతలు కన్నారావు, శ్రీరామమూర్తి, కాశీబాబు, రామ్మోహనరావుపాల్గొన్నారు. వాడ్రాపల్లిలో పేదలకు సర్పంచ్ నూకరాజు బియ్యం పంపిణీ చేశారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): మహానేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు అచ్యుతాపురం మండలంలో శనివారం వాడవాడలా ఘనంగా జరిగాయి. హరిపాలెం గ్రామంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మండల వైఎస్సార్‌సీపీ మాజీ అధ్యక్షుడు ఎం.సూర్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మల్లవరం, నరేంద్రపురం గ్రామాల్లో జరిగిన వేడుకల్లో కోన బుజ్జి, సర్పంచ్ వాసు, శోభన్‌బాబు, చందక శివ, కొండకర్లలో శివ తదితరులు, నునపర్తి గ్రామంలో సర్పంచ్ అనురాధ, ఉప సర్పంచ్ అప్పలరాజు పాల్గొన్నారు. పూడిమడకలో కేక్ చేశారు. సర్పంచ్ భర్త చేపల వెంకటరమణ, ధనరాజ్, గంగిరి రవి, మేరీ చిన్నారావు పాల్గొన్నారు. అచ్యుతాపురం జంక్షన్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు దేశంశెట్టి శంకర్‌రావు, ఎంపీపీ కోన బుజ్జి, జెడ్పీటీసీ రాంబాబు, కోఆప్షన్ జెడ్పీటీసీ నర్మాల కుమార్, విమలనాయుడు, ఎంపీటీసీ లాలం శ్రీను, వడిశెల శ్రీనివాసరావు, రావి శోభన్‌బాబు, శనివాడ జువ్వాల నాయుడు పాల్గొన్నారు.

రాంబిల్లి : రాంబిల్లిలో జెడ్పీటీసీ ధూళి నాగరాజు , ఎంపీపీ గొట్టుముక్కల శిరీష భర్త శ్రీనుబాబు, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పిన్నంరాజు కిషోర్ , వైస్ ఎంపీపీ కళిరెడ్డి నర్సింగరావు, మండల సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కట్టుబోలులో శిష్టకరణం నాయకులు దశమంతరావు సన్నయ్య, చిన్ని తదితరులు వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ జాబితాలో తమ కులాన్ని చేర్చిన వైఎస్సార్ తమకు ఎంతో మేలు చేశారని సన్నయ్య అన్నారు.

అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌తో ఎన్నో ప్రయోజనాలు



డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

పాయకరావుపేట : నియోజకవర్గ ప్రధాన కేంద్రం పాయకరావుపేటలో ప్రభుత్వం అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. వైఎస్సార్ జయంతి, రైతు దినోత్సవం సందర్భంగా పాయకరావుపేట సమీపాన పీఎల్ పురం గ్రామ పరిధిలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు మేలు చేయడం కోసం సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో రూ.62 కోట్లతో 3 చోట్ల వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసి, మన నియోజకవర్గంలో కూడా ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు నాణ్యతను పరీక్షించే కేంద్రంతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను, ఎంపీపీ పార్వతీ తాతారావు, జెడ్పీటీసీ సూరిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు బాబూరావు, పీఎల్ పురం సర్పంచ్ సోమన్నదొర, ఏడీఏ రాజ్‌కమల్, వ్యవసాయ శాఖ అధికారులు ఆదినారాయణ, ఉమాప్రసాద్, బి.సాజన్య, చిరంజీవి, సరోజిని, సుగుణ పాల్గొన్నారు.

యలమంచిలిలో అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం



అగ్రి ల్యాబ్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు



వైఎస్సార్ ఉచిత పంటల బీమా నమూనా చెక్కును రైతులకు అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

యలమంచిలి : అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లను రైతులందరూ విధిగా వినియోగించుకోవాలని యలమంచిలి ఎమ్మెల్యే రమణమూర్తిరాజు అన్నారు. శనివారం పట్టణంలో రామ్‌నగర్ హైవే వద్ద రూ.82 లక్షలతో నూతనంగా నిర్మించిన నియోజకవర్గ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ భవనాన్ని ఎమ్మెల్యేతో పాటు డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మ, ఎంపీపీగోవింద్, జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి ప్రారంభించారు. పరిశోధనశాలలో పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల కోసం నియోజకవర్గానికో వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వం నిర్మించిందని తెలిపారు. రైతులు తాము కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులను నాణ్యమైనవో కావో తెలుసుకోవడానికి ఇక్కడ ప్రయోగశాల దోహదపడుతుందని అన్నారు. మట్టి, నీరు, మైక్రోబయోలజీ, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడా ఇక్కడ నిర్వహిస్తారని వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శేషు, యలమంచిలి పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు యర్రయ్యదొర, ప్రజాప్రతినిధులు మహాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు నాగేశ్వరావు, గుప్తా, కౌన్సిలర్లు సత్తిబాబు, దాసరి కుమార్, కోఆప్షన్ సభ్యురాలు షేక్ సయ్యద్ బేబి, ఏడీఏ రవిప్రకాష్, మండల వ్యవసాయాధికారి మోహనరావు, వీఏవో దేముడు పాల్గొన్నారు.

వైఎస్సార్ పంటల బీమా రైతులకు వరం

రైతులకు ఉచిత పంటల బీమా ఒక వరం అని యలమంచిలి ఎమ్మెల్యే రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. ఏటికొపాక గ్రామానికి చెందిన 515మంది రైతులకు రూ.38.97 లక్షల ఉచిత పంటల బీమా నమూనా చెక్కును శనివారం యలమంచిలిలో అందజేశారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

కోటవురట్ల : ప్రకృతి వ్యవసాయంతో పంటలో మంచి దిగుబడి రావడంతో పాటు ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని ప్రకృతి సేద్యం మండల యాంకర్ వరహాలమ్మ అన్నారు. సుంకపూరులో ప్రకృతి సేద్యంతో కలిగే మేలును మహిళా రైతులకు వివరించారు. రానున్న ఖరీఫ్‌లో మంచి దిగుబడి కోసం కచ్చితంగా సామూహిక విత్తన శుద్ధి అవసరమన్నారు. ఇందుకోసం జీవామృతాన్ని తయారు చేసుకుని ప్రకృతి సేద్యం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసీఆర్పీలు ఎస్.అప్పారావు, మల్లేశ్వరి పాల్గొన్నారు.

నాగులాపల్లి సబ్‌సెంటర్ తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో హేమంత్

మునగపాక: నాగులాపల్లి సబ్ సెంటర్‌ను శనివారం అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎ.హేమంత్ ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలో అందిస్తున్న సేవలతో పాటు 105 రకాలకు సంబంధించిన మందులు, రికార్డులు పరిశీలించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు, వెక్టర్ కంట్రోల్ కార్యక్రమంపై ఆరా తీశారు. ఆర్‌సీహెచ్ పోర్టల్‌లో గర్భిణులు, పిల్లల నమోదు వివరాలు, టీకాలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని డ్రైనేజీలను పరిశీలించారు.

విద్యతోనే సమాజ అభివృద్ధి

కోటవురట్ల : విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యపడుతుందని మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు అన్నారు. మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని స్థానిక కేజీబీవీలో డీవీ యువసేన ఆధ్వర్యంలో శనివారం సేవా కార్యక్రమం నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి విద్యార్థినులకు పంచారు. అనంతరం వైఎస్సార్ జ్ఞాపకార్థం విద్యార్థినులకు వాటర్ బాటిల్స్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థినుల చేతుల్లోనే దేశ భవిష్యత్ దాగి ఉందన్నారు. పిల్లలకు బంగారు భవిష్యత్‌ను ఇచ్చేందుకు జగనన్న ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. కేజీబీవీలలో నాణ్యమైన విద్య అందుతోందని, బాగా చదువుకుని మంచి భవిష్యత్తును పొందాలని ఆకాంక్షించారు. మెయిన్‌రోడ్డు నుంచి కేజీబీవీ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.